JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి | శుక్రవారం 17-10-2025

Medchal - Malkajgiri | Friday 17-10-2025

jayabherinews

సంపుటి : 02 | సంచిక : 141 | పేజీలు : 8 | వెల : 5

Vol. 02 | Issue 141 | Pages : 8 | ₹: 5



విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?

సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?

మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..

డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...

"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889 call me

jayabheripaper@gmail.com






2 లో

# ఏపీ.. హ్యాపీ...
# ప్రధాని ప్రశంసలు

- ఏపీలో రూ.13,429 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**శంకుస్థాపనలు:**

- విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థ - రూ. 2886 కోట్లు
- ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - రూ. 4922 కోట్లు
- కొత్త వలస - విజయనగరం మధ్య 4వ లైన్ – రూ. 493 కోట్లు
- పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ - రూ. 184 కోట్లు
- సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి - రూ. 964 కోట్లు

**ప్రారంభోత్సవాలు:**

- రేణిగుంట - కడప - మదనపల్లె రోడ్డు - రూ. 82 కోట్లు.
- కడప – నెల్లూరు - చునియంపల్లి రోడ్లు - రూ. 286 కోట్లు.
- కనిగిరి బైపాస్ రోడ్ - రూ. 70 కోట్లు.
- గుడివాడ-నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి – రూ. 98 కోట్లు.
- కల్యాణదుర్గం - రాయదుర్గం - మొలకలమూరు రోడ్డు – రూ. 13 కోట్లు.
- పీలేరు - కలసూర్ నాలుగు లేన్ల రోడ్ - రూ. 593 కోట్లు.
- నిమ్మకూరులోని BELలో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి కేంద్రం - రూ. 362 కోట్లు.
- చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ – రూ. 200 కోట్లు.

**జాతికి అంకితం:**

- కొత్తవలస –కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు– రూ. 546 కోట్లు
- శ్రీకాకుళం- అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ -రూ. 1730 కోట్లు



# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సేవలో మోదీ

- మల్లన్నను దర్శించుకొన్న నాలుగో ప్రధాని

**జయభేరి, కర్నూలు, అక్టోబరు 16:**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం శ్రీశైలం పర్యటనకు విచ్చేశారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం అధికారులు, వేద పండితులు, జిల్లా అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. మొదటిగా స్వామివారికి పంచామృతాలతో రుద్రాభిషేకం చేసిన ప్రధాని మోదీ అనంతరం శ్రీ భ్రమరాంబ అమ్మవారి సేవలో పాల్గొన్నారు. అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించిన తర్వాత ఆలయం బయట కాసేపు ధ్యానంలో గడిపారు. ఆలయ వేద పండితులు వేదమంత్రోచ్చారణాల మధ్య మోదీకి, చంద్రబాబు నాయుడికి, పవన్ కళ్యాణ్‌కి ఆశీర్వచనం అందజేశారు. అమ్మవారి స్వామి వార్ల ప్రసాదాలను అలాగే చిత్రపటాన్ని మోడీకి ఆలయ అధికారులు అందించారు. మోదీకి గౌరవపూర్వకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా శ్రీశైల ఆలయ కళా రూపాన్ని ప్రదానం చేశారు. ప్రధానమంత్రికి ఆలయ విశేషాలను అధికారులు తెలియ చేశారు. సుమారు గంట సేపు ప్రధాని

...మిగతాది 2 లో

# తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు




- బీసీ రిజర్వేషన్‌లపై తెలంగాణ ప్రభుత్వానికి బిగ్‌షాక్
- సుప్రీంకోర్టులో హోరాహోరీ వాదనలు

**జయభేరి, న్యూ ఢిల్లీ:**

సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు అయింది. తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేసింది. మెరిట్ ఆధారంగా తదుపరి తెలంగాణ హైకోర్టులో కేసుల విచారణ కొనసాగుతుందని వ్యాఖ్యానించింది. గురువారం నాడు తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు విచారించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం విచారణ జరిపింది. బీసీ రిజర్వేషన్ల జీవో నెంబర్ 9 పై తెలంగాణ హైకోర్టు స్టే ను రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేసింది. ఎస్టీ ప్రాంతాలలోనే రిజర్వేషన్ల పెంపుకు మినహాయింపులు ఉన్నాయి కదా అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వి తర వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. తెలంగాణ బీసీ బిల్లులకు రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం ఇవ్వలేదు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాయని అన్నారు. శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించాం. డేటా బేస్ ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించుకోవచ్చని ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దేశంలో ఎక్కడా లేనివిధంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాము. గవర్నర్ బిల్లు

...మిగతాది 2 లో

# ప్రభుత్వ కొనసాగింపుతో ఎపి నెం.1 కావడం గ్యారంటీ



- మోడీజీ 3సార్లు ప్రధాని కాబట్టే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్రప్రజలకు రూ.8వేల కోట్ల లబ్ధి
- ఆంధ్రప్రదేశ్ కు అన్నివిధాలా ప్రధాని మోడీ సహకారం
- డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తో ఎపిలో అభివృద్ధి పరుగులు
- కర్నూలు సూపర్ జిఎస్ టి – సూపర్ సేవింగ్స్ సభలో మంత్రి లోకేష్

**జయభేరి, కర్నూలు:**

ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోడీజీకి అపారమైన ప్రేమ. 16నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ 1 కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్ వేడుకల్లో భాగంగా కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... స్థిరమైన అభివృద్ధి


...మిగతాది 2 లో

# మీడియా ముందుకు వెళ్లొద్దు



**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 16 :**

"మీడియా ముందుకు వెళ్లవద్దు. కూర్చుని మాట్లాడుకుందాం" అని తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి సూచించినట్లు సమాచారం. ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి నటరాజన్ సూచించారుకొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకున్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లోని కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారనే సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడకి చేరుకున్నారు.కొండా సురేఖ కుమార్తె సుష్మిత పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సుష్మిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో నటరాజన్ మాట్లాడినట్లు సమాచారం.



# మమ్మల్ని ఏమి చేయలేరు

- రేవంత్ పై కొండా కూతురు హాట్ కామెంట్స్

**జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 16:**

తెలంగాణ ప్రభుత్వాన్ని కొత్త వివాదం ఊపేస్తోంది. మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ ఓ సిమెంట్ కంపెనీ యాజమాన్యాన్ని బెదిరించారనే ఆరోపణలు రాజకీయ కలకలం రేపుతున్నాయి. అనంతర పరిణామాలతో వివాదంలోకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను కూడా లాగుతున్నారు మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మిత. బుధవారం అర్ధరాత్రి నుంచి జరుగుతున్న హైడ్రామాలో అనేక పరిణామాలు జరుగుతున్నాయి.ఈ వివాదంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా ఫ్యామిలీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మరికొందరు రెడ్లు

...మిగతాది 2 లో



# లండన్‌కు చంద్రబాబు

**జయభేరి, విజయవాడ, అక్టోబరు 16:**

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మరో విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. వచ్చే నెల ఆయన లండన్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు అధికారికంగా ధృవీకరించారు.నవంబర్ 2వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్‌కు బయల్దేరుతారు. ఈ పర్యటన మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా ఆయన పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ పెట్టుబడిదారులతో సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని, ప్రభుత్వ విధానాలను, అందుబాటులో ఉన్న అవకాశాలను వారికి వివరించనున్నారు. వచ్చే నెల విశాఖపట్నంలో జరగబోయే సీఐఐ పారిశ్రామిక సదస్సు ద్వారా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

▶▶ మొదటిపేజీ తరువాయి

## పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

పెండింగ్లో పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఏకాభిప్రాయంతో ఆమోదించిన బిల్లును పెండింగ్ లో పెట్టారు. బిల్లును ఛాలెంజ్ చేయకుండా బిల్లు ద్వారా విడుదల చేసిన జీవోను సవాల్ చేశారు. రిజర్వేషన్లను పెంచుకునే సౌలభ్యం ఇందిరా సహాన్ని జడ్జిమెంట్ లో 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు విధించిన ట్రిపుల్ టెస్ట్ కండిషన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది. డెడికేటెడ్ కమిషన్ ద్వారా సర్వే జరిపి ఎంపరికల్ డేటా సేకరించింది. కమిషన్ సిఫారసు ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించాం. బీసీ జనాభా డేటా ఆధారంగానే బీసీల రిజర్వేషన్లు పెంచామని అన్నారు. ఇంటింటికి తిరిగి సామాజిక ఆర్థిక కుల సర్వే నిర్వహించాం. సమగ్రంగా , సాంకేతికంగా సర్వే జరిపాం. అన్ని వర్గాలతో విస్తృత సంప్రదింపులు జరిపాం. 94,000 మంది డేటా సేకరించారు. ఇండియాలో ఎక్కడ లేని విధంగా ఈ సర్వే నిర్వహించాం. దీనిపైన స్టే ఎలా విధిస్తారు ? హైకోర్టు మధ్యంతర తీర్పులో ఎలాంటి సహేతుక కారణాలు లేవు. వెంపరికల్ డేటా ద్వారా ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గౌలి కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని అన్నారు. పిటిషనర్ మాధవరెడ్డి తరఫున న్యాయవాది గోపాల్ ఎస్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండకూడదని సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో స్పష్టం చేసింది. షెడ్యూల్ ఏరియా, గిరిజన ప్రాంతాలలో మాత్రమే 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుమతి ఉంది. జనరల్ ఏరియాలలో రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచడానికి వీలులేదు. తెలంగాణలో అలాంటి షెడ్యూల్ ఏరియాలు లేవని అన్నారు. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ఇదే తీర్పు వెల్లడించింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లో కూడా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల పెంపును తిరస్కరించింది. 50 శాతానికి మించకుండా ఎన్నికలకు వెళ్లాలని సుప్రీంకోర్టు సూచించింది. ట్రిపుల్ టెస్ట్ లో కూడా 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండదని అన్నారు.

## ఎపి నెం.1 కావడం గ్యారంటీ

సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోడీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ 1 కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటిష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు. సూపర్ జిఎస్టీ - సూపర్ సేవింగ్స్ తో దసరా, దీపావళి కలిపి ఒకేసారి వచ్చినట్లుగా ఉంది. అలాంటి సూపర్ పండుగను 140 కోట్ల ప్రజలకు అందించారు మన ప్రధాని నమో. పేద, మధ్య తరగతి ప్రజల పై పన్నుల భారం తగ్గించారు. ట్యాక్స్ తగ్గడం వలన ఒక్కో పేద, మధ్య తరగతి కుటుంబానికి ఏడాదికి 15 వేలు మిగులుతుంది. జిఎస్టి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నప్పుడు అధికారులు ప్రభుత్వానికి వేల కోట్ల నష్టం వస్తుందని చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు దేశానికి లాభం జరుగుతుందని నమో అన్నారు. నిత్యావసరాలు, విద్య, వైద్యం, వ్యవసాయం... ఇలా పేద, మధ్య తరగతి ప్రజలు ఉపయోగించే ప్రతి వస్తువు పై జీఎస్టీ తగ్గించారు. జీఎస్టీ తగ్గడంతో ప్రజలు పండగ చేసుకుంటున్నారు. పేద ప్రజల చిరునవ్వే మన నమో కి పండగ. పేద ప్రజల ఆనందమే మన నమో కి పండగ. పేదరికం లేని దేశమే మన నమో కల. జీఎస్టీ తగ్గించాలని ప్రధాని నిర్ణయం తీసుకున్న తరువాత మన ఫైనాన్స్ మంత్రి కేశవ్ వచ్చి దాదాపు 8 వేల కోట్లు నష్టపోతామని ముఖ్యమంత్రి చంద్రబాబు కి చెప్పారు. ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు ... పేద ప్రజలకు 8 వేల కోట్ల లాభం జరుగుతుంది కదా అని సిఎం అన్నారు. నమో ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే, దానికి చంద్రబాబు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. కేంద్రంలో మన నమో ... రాష్ట్రంలో మన సిబిఎన్. ఇది డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్. ప్రధాని సహాయంతో విశాఖ ఉక్కు ను కాపాడుకున్నాం. విశాఖ లో రైల్వే జోన్ ఏర్పాటు చేసుకున్నాం. పోలవరం పనులు వేగవంతం అయ్యాయి. అమరావతి పనులు వేగంగా జరగడానికి, కర్నూలు లో హై కోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరిస్తున్నారు. ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాష్ట్రం లో ఏర్పాటు చెయ్యమని కంపెనీ వాళ్లను కోరినప్పుడు వాళ్లు మాకు మూడు అంశాల్లో క్లారిటీ కావాలని అడిగారు. వెంటనే మన ముఖ్యమంత్రి ప్రధానిని కలిసి చెప్పిన వెంటనే ఆయన దానికి అంగీకరించారు. నమో సహకారం వల్లే భారత్ లో అతి పెద్ద స్టీల్ ప్లాంట్ ఆంధ్రప్రదేశ్ కు వచ్చింది. గూగుల్, స్పేస్ సిటీ , డ్రోన్ సిటీ, కొప్పర్తి, ఓర్వకల్ ఇండస్ట్రియల్ నోడ్, బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం సహకరిస్తోంది. దట్ ఈజ్ ద పవర్ ఆఫ్ డబుల్ ఇంజన్ బుల్లెట్ సర్కార్. నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం ప్రారంభించినా విజయమే. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత దేశానికి ప్రధానిగా నమో 25 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు. కష్టపడి పనిచేయడానికి ప్రత్యామ్నాయం లేదు. 25 ఏళ్లు అధికారంలో ఉన్నా మన నమో మొదటి రోజు ఎంత కష్టపడ్డారో ఇప్పటికీ అంతే హార్డ్ వర్క్ చేస్తూనే ఉన్నారు. గుజరాత్ ను పవర్ ఫుల్ స్టేట్ గా మార్చారు. ఇప్పుడు భారత దేశాన్ని సూపర్ పవర్ గా మారుస్తున్నారు. గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు. మన దేశ ప్రభుత్వాలు యూఎన్ దగ్గరకో, ఇతర దేశాల దగ్గరకో వెళ్లి సాయం కోరేవారు. మన నమో రూటే సెపరేటు. పెహల్గావ్ లో నమో కొట్టిన దెబ్బకి పాకిస్థాన్ దిమ్మ తిరిగిపోయింది. అమెరికా ట్యాక్సులు పెంచితే పెద్ద పెద్ద దేశాలు కూడా వణికిపోయాయి. నమో ఆత్మనిర్బర్ భారత్ వంటి కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారు. నమోకి దేశ ప్రజలు అంటే నమ్మకం.. మనకి నమో అంటే నమ్మకం. ఆ నమ్మకమే దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## మమ్మల్ని ఏమి చేయలేరు

టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. బీసీలను అణగదొక్కుతున్నారని అన్నారు. ఇందులో కడియం శ్రీహరితోపాటు వరంగల్జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతలంతా భాగమై ఉన్నారని అన్నారు. ఢిల్లీ పెద్దలు బీసీలను ఎదగాలనే స్పీచ్లు ఇస్తుంటే తెలంగాణలో మాత్రం తొక్కుతున్నారని మండిపడ్డారు. రోహిణ్ రెడ్డికి గన్ ఇచ్చింది రేవంత్ రెడ్డి అని, ఆయన చెబితే ఇదంతా జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. సుస్మిత కామెంట్స్ ఏంటంటే...."రెడ్డిలు అంతా కలసి మా కుటుంబం మీద పగ పట్టారు. మా కుటుంబం మీద రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి కుట్ర చేస్తున్నారు. రోహిణ్ రెడ్డికి చెప్పే రేవంత్ రెడ్డి అతను సుమంత్ను పిలిచారు. సుమంత్ వెళ్ళి మాట్లాడి వచ్చేశాడు అంతే. ఈరోజు కేసు పెట్టి, అర్ధరాత్రి మా ఇంటికి పోలీసులను పంపి మా అమ్మను అరెస్ట్ చేయాలని చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి లాయల్గా ఉండడమే మేము చేసిన తప్పా.. రేవంత్ రెడ్డి మా కుటుంబం మీద ఎందుకు పడ్డారు. రేవంత్ రెడ్డి అన్నదమ్ములు తిరుపతి రెడ్డికి, కొండల్ రెడ్డికి గన్ మెన్లు ఎందుకు ఉన్నారు అసలు?. వాళ్ళు కాంగ్రెస్ పార్టీ కోసం ఏం చేశారని వాళ్ళకి గన్ మెన్లను ఇచ్చారు."ఇదంతా మేడారం పనుల టెండర్ల నుంచి మొదలైందని సుస్మిత చెప్పుకొచ్చారు. "మా అమ్మ పరిధిలో ఉన్న ఎండోమెంట్ శాఖలో టెండర్ పడితే అది పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయనకు కావలసిన వాళ్ళకు ఇచ్చుకున్నారు. ఆ టెండర్ ఫిజికల్ బిడ్ తెరిచినప్పుడు మా వాళ్ళకు వచ్చినా పొంగులేటి తీసుకున్నారు. మా అమ్మకు ఫోన్ చేసి విత్ డ్రా చేసుకోమని చెప్పారు. మేము ఎందుకు చేసుకుంటాం అంటే మాకు తెలియకుండా వాళ్ళ వ్యక్తికి ఇచ్చుకున్నారు. ఆ టెండర్ మా అమ్మ శాఖ నుంచి వెంటనే రెవెన్యూ శాఖకు బదిలీ చేశారు." అని ఆరోపించారు. తర్వాత ఓ వీడియో రిలీజ్ చేసిన సుస్మిత... పోలీసులు తన ఇంటి చుట్టూ ఉన్నారని బయటకు వచ్చే పరిస్థితి లేదని చెప్పారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా కార్యకర్తలు నమ్మిని వాళ్ల కోసం నిలడతామని తెలిపారు. ఇందులో అందరి కుట్రలను బహిర్గతం చేస్తామని శపథం చేశారు. తమను ఎవరూ ఏం చేయలేరని పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వాలని డెక్కన్ సిమెంట్స్ కంపెనీ ప్రతినిధుల పాయింట్ బ్లాంక్లో గన్ పెట్టి బెదిరించారని కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్పై ఆరోపణలు వచ్చాయి. రేవంత్ రెడ్డి సన్నిహితుడు రోహిన్ రెడ్డి ఆఫీసులోనే ఈ ఘటన జరిగినట్టు ప్రచారం జరుగుతోంది. హుజూర్ నగర్ నియోజకవర్గానికి డైరెక్ట్గా సంబంధం ఉండటంతో ఈ విషయంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫిర్యాదు చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో ప్రభుత్వం ఆయన్ని రెండు రోజుల క్రితమే విధుల నుంచి తప్పించింది. బెదిరించిన విషయాన్ని తెలుసుకున్న సీఎం... సుమంత్ను విచారించాలని సూచించారు. అవసరం అయితే అరెస్టు చేసి ఏం జరిగిందో తెలియజేయాలని చెప్పారు. దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు సుమంత్ కోసం గాలించారు. చివరకు సురేఖ ఇంట్లో ఉన్నట్టు తెలుసుకున్నారు. వెళ్లే సరికి సుస్మిత వారిని అడ్డుకున్నారు. ఈ హడావిడి నడుస్తున్న టైంలోనే సుమంత్ను తన కారులో ఎక్కించుకొని సురేఖ మంత్రిక్వార్టర్స్కు వెళ్లిపోయారు. ఇప్పుడు సుమంత్ను పోలీసులకు అప్పగిస్తారా లేదా, సాయంత్రం జరిగే మంత్రి మండలి భేటీకి వస్తారా లేదా అనేది ఆసక్తిగా మారింది.

# వెండితెర వెలుగులే బెటర్

**సినిమా రంగం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టడం మన దేశంలో కొత్త కాదు. ఎన్టీఆర్, ఎంజీఆర్, జయలలిత వంటి దిగ్గజాలు వెండితెరపై తమ ఇమేజ్ను రాజకీయ విజయాలుగా మలచుకున్నారు. అయితే, ఈ గ్లామరస్ ప్రయాణంలో విజయ శిఖరాలను చేరుకున్నవారు కొందరైతే, క్షేత్రస్థాయి రాజకీయాల కష్టాలు, ఆర్థికపరమైన ఇబ్బందులతో నిరాశకు గురైనవారు ఎంతో మంది ఉన్నారు.**



రాజకీయాల వల్ల నష్టం తప్ప లాభం లేదని భావించే వారు ఈ మధ్య పెరుగుతున్నారు. తాజాగా కేరళకు చెందిన బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి సురేశ్ గోపీ .., బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలు ఈ వాస్తవాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాయి.కేరళ నుంచి బీజేపీ తరఫున గెలిచి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందిన సురేశ్ గోపీ, రాజకీయాల్లో లాభం కంటే నష్టమే ఎక్కువని బహిరంగంగా ప్రకటించడం సంచలనం సృష్టించింది. సినిమాలు చేసుకుంటే మంచి ఆదాయం ఉండేదని, కానీ రాజకీయాల్లోకి వచ్చాక ఆదాయం తగ్గిపోయిందని, అవసరాలు తీరడం లేదని ఆయన వాపోయారు. మంత్రి పదవిని వదిలేసి మళ్లీ సినిమాల్లోకి వెళ్లాలని యోచిస్తున్నట్లు చెప్పడం, రాజకీయ జీవితంపై ఆయనకున్న అసంతృప్తిని తెలియజేస్తుంది.దీనికి కొనసాగింపుగా, హిమాచల్ ప్రదేశ్లోని మండీ నుంచి లోక్సభకు ఎన్నికైన కంగనా రనౌత్ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సినీ రంగాన్ని, రాజకీయ రంగాన్ని పోల్చుతూ.. రాజకీయం చాలా కష్టమని, పైగా ఇందులో ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువని నిట్టూర్చారు.

ఒక నిజాయితీపరుడైన ఎంపీకి వచ్చే జీతం తమ నియోజకవర్గాల్లో పర్యటనలు, పీఏల జీతాలు, ఇతర అవసరాలకు సరిపోవడం లేదని, లక్షల్లో ఖర్చవుతోందని ఆమె వివరించారు. ఈ పరిస్థితి ఇలాగే ఉంటే నిజాయితీగా ప్రజా సేవ చేసేందుకు ఎవరూ ముందుకు రారని కంగనా ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ స్థాయి సమస్యలను కూడా తమ వద్దకు ప్రజలు తీసుకొస్తున్నారని, వాటిని సొంత డబ్బుతో పరిష్కరించమని అడుగుతున్నారని ఆమె అసహనం వ్యక్తం చేశారు.సినిమా రంగంలో నటులు భారీ పారితోషికాలు అందుకుంటారు. వారికి ఉండే ప్రజాదరణ, స్టార్డమ్ తక్కువ కాలంలోనే కోట్లలో ఆదాయాన్ని ఆర్జించి పెడుతుంది. అదే సమయంలో, రాజకీయాలు ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రజల కోసం పనిచేసే ప్రజాప్రతినిధులకు ఆదాయం కంటే ఖర్చులే అధికం. సినిమా స్టార్గా ఒక్క సినిమాకు కోట్లు తీసుకునేవారు, రాజకీయాల్లోకి వచ్చాక జీతం, అలవెన్సులు మాత్రమే ప్రధాన ఆదాయ వనరుగా ఉంటాయి. ఇది వారి మునుపటి ఆదాయంతో పోలిస్తే చాలా తక్కువ. ప్రజాప్రతినిధి అయిన తర్వాత నియోజకవర్గంలో పర్యటనలు, కార్యకర్తలను, ప్రజలను కలుసుకోవడం, వారి సమస్యలను పరిష్కరించడానికి అయ్యే ఖర్చులు ఊహించిన దానికంటే ఎక్కువగా ఉంటాయి. నటులకు తెరపై ఉండే గ్లామర్, రాజకీయాల్లో కనిపించదు. ఇక్కడ నిజమైన ప్రజాసేవ, క్షేత్రస్థాయి కష్టాలు, రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయి. సినిమాలు, రాజకీయాలు రెండూ సమయాన్ని, శక్తిని డిమాండ్ చేస్తాయి. సినిమా పారితోషికం కోసం కొంత సమయం కేటాయించి, రాజకీయాలకు పూర్తి న్యాయం చేయలేకపోవడం, లేదా పూర్తిగా సినిమాలను వదులుకోలేకపోవడం వంటి సందిగ్ధత కూడా వారిలో ఆందోళన కలిగిస్తుంది.

సురేశ్ గోపీ, కంగనా రనౌత్ వంటి ప్రముఖ నటుల వ్యాఖ్యలు... వెండితెర వెలుగులు, రాజకీయాల క్లిష్టత మధ్య ఉన్న ఆర్థిక, వాస్తవ వ్యత్యాసాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయి. గోపి కేరళ నుండి కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు, బిజెపి అనుభవజ్ఞుడైన సి సదానందన్ మాస్టర్ను కేంద్ర మంత్రివర్గంలో తన స్థానంలో నియమించాలని సిఫార్సు చేశారు. మాస్టర్ రాజకీయ సహకారాలను ఆయన హైలైట్ చేస్తూ "నన్ను తొలగించిన తర్వాత సదానందన్ మాస్టర్ను కేంద్ర మంత్రిగా చేయాలని నేను నిజాయితీగా చెబుతున్నాను. ఇది కేరళ రాజకీయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయంగా మారుతుందని నేను నమ్ముతున్నాను" అని అన్నారు. 1994లో సిపిఐ(ఎం) కార్యకర్తలు చేసిన దాడిలో రెండు కాళ్లను కోల్పోయిన రాజకీయ హింస నుండి బయటపడిన మాస్టర్, ఉత్తర కన్నూర్ రాజకీయాల్లో మంచి పేరు సంపాదించారు. మలయాళ సినిమా రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటులలో ఒకరైన సురేష్ గోపి 2016 అక్టోబర్లో బిజెపిలో చేరారు. 2024లో త్రిసూర్ నుండి లోక్సభకు ఎన్నికయ్యారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించినప్పటి నుండి, గోపి తన సినీ కెరీర్ను చాలా వరకు నిలిపివేశారు, కానీ తన రాజకీయ బాధ్యతలను నిర్వర్తిస్తూనే నటనకు తిరిగి రావాలని కోరుకుంటున్నట్లు అనేకసార్లు వ్యక్తం చేశారుప్రజా జీవితంలో నిజాయితీగా, నిస్వార్థంగా పనిచేయాలంటే, ఆదాయం కంటే ఖర్చులే అధికంగా ఉండే ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో, తగినంత జీతం, అలవెన్సులు లేకపోవడం వల్ల నిస్వార్థ ప్రజాసేవకు అడ్డుగోడగా మారుతుందని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. సినిమా రంగం నుంచి వచ్చిన సెలబ్రిటీలకు ఇప్పుడిప్పుడే రాజకీయాల్లోని ఈ ఖర్చుల తత్వం బోధపడుతున్నట్టు కనిపిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత ఆవేదన మాత్రమే కాదు, భారత రాజకీయాల్లో నిజాయితీగా పనిచేయాలనుకునే ప్రతి ప్రజాప్రతినిధి ఎదుర్కొనే సవాలుకు అద్దం పడుతోంది.



# ఏపీ.. హ్యాపీ...

✍ జయభేరి, కర్నూలు, అక్టోబరు 16 :

చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కర్నూలులో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. శ్రీశైలం మల్లికార్జునస్వామి దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ద్వాదశ జ్యోతిర్లాంగాల్లో రెండోది అయిన శ్రీశైల మల్లికార్జునుడిని నేడు దర్శించుకున్నానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవానికి, సంస్కృతికి నిదర్శనమన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని ప్రధాని అన్నారు. గత పదహారు నెలల్లో ఏపీలో అభివృద్ధి శరవేగంతో ముందుకు సాగుతున్నాయని అన్నారు. వికసిత్ భారత్ గా... 2047 నాటికి వికసిత్ భారత్ గా తయారవుతుందని మోదీ అన్నారు. 21వ శతాబ్దం భారతీయుల శతాబ్దమని చెప్పారు. ఈరోజు ఈ వేదిక మీద నుంచి రైలు, రోడ్డు, విద్యుత్తు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశానని అన్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో కనెక్టివిటీ పెరుగుతుందని మోదీ అన్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల కర్నూలు పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని మోదీ అభిప్రాయపడ్డారు. రైలు మార్గాన్ని పెంచుకుంటూ వెళుతున్నామని, తద్వారా దేశంలోని అన్ని ప్రాంతాలకు రైలు సౌకర్యం ఏర్పడుతుందని మోదీ అన్నారు. రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ లో గూగుల్ సంస్థ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందని మోదీ అన్నారు. అమెరికా బయట పెట్టుబడుల్లో ఏపీలో తమ పెట్టుబడి ఎక్కువని గూగుల్ సీఈవో తనతో చెప్పారని మోదీ వివరించారు.. విశాఖపట్నం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, కనెక్టివిటీ హబ్ గా ఏర్పాటు కాబోతుందని మోదీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధితో పాటు రాయలసీమ అభివృద్ధి కూడా జరగాలని అన్నారు. కర్నూలులో ఈరోజు ప్రారంభమైన పనులు రాయలసీమలో అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని మోదీ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సామర్థ్యాన్ని విస్మరించి దేశానికి నష్టం చేకూర్చాయని మోదీ అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం మారబోతుందని మోదీ అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మరింత అభివృద్ధి చెందుతుందని మోదీ అభిప్రాయపడ్డారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో ఉపయోగపడనున్నాయని అన్నారు.

### మల్లన్నను దర్శించుకొన్న నాలుగో ప్రధాని...

ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలంలోని భ్రమరాంబికామల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కర్నూలు నుంచి హెలికాప్టర్ లో సుండిపెంటకు ప్రత్యేక హెలికాప్టర్ లో ప్రధాని మోదీ చేరుకున్నారు. హెలికాప్టర్ లో ప్రధాని మోదీతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉన్నారు. సుండిపెంట నుంచి రోడ్డు మార్గాన శ్రీశైలం చేరుకున్న ప్రధాని మోదీ కాసేపు భ్రమరాంబ అతిథిగృహంలో విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం ఆలయానికి వచ్చారు. ఆలయం వద్ద వేదమంత్రాలతో అర్చకులు ప్రధానికి స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అనంతరం మల్లికార్జున స్వామి వారికి పంచామృత అభిషేకం చేశారు. అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు. అక్కడి నుంచి నేరుగా శివాజీ స్ఫూర్తి కేంద్రానికి వెళ్లి కాసేపు ధ్యానం చేస్తారు. ఇప్పటి వరకూ శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని ముగ్గురు ప్రధానులు మాత్రమే దర్శించుకున్నారు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, పీవీ నరసింహరావులు ఈ క్షేత్రానికి వచ్చారు. నాలుగో ప్రధానిగా నరేంద్ర మోదీ శ్రీశైలం వచ్చారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి సేవలో మోదీ

ఆలయంలో గడిపారు.శ్రీశైలంలోనే ఉన్న ఛత్రపతి శివాజీ మహారాజ్ స్మారక స్ఫూర్తి కేంద్రాన్ని శ్రీశైలం పర్యటనలో ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంయుక్తంగా సందర్శించారకేంద్రంలోని గోడలపై ఉన్న శివాజీ జీవిత విశేషాలు తెలియజేసే చిత్రాలను ఆసక్తిగా మోదీ పరిశీలించారు.

కేంద్రంలో ఉన్న అతి పెద్ద శివాజీ చిత్రానికి మోదీ నమస్కరించారు. దర్బార్ హాలు, ధ్యాన మందిరాల ప్రాముఖ్యతను అధికారులు మోదీకి వివరించారు. ధ్యాన మందిరంలో ఉన్న అమ్మవారి విగ్రహానికి పూలను సమర్పించి నమస్కరించారు. కేంద్రం నిర్వహణ వివరాలను తెలుసుకొని నిర్వాహకులను అభినందించారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధాని వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం యొక్క విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను అర్చకులు ప్రధానికి వివరించారు. అనంతరం ప్రధాని తన పర్యటనకు సంబంధించిన ఫోటోలను 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు.

ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. గతంలో జవహర్లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రధానిగా మోదీ శ్రీశైలానికి రావడం ఇదే తొలిసారి. ఆలయ దర్శనం తర్వాత ప్రధాని మోదీ శ్రీశైలంలో ఉన్న శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ క్షేత్రాన్ని సందర్శించిన దానికి గుర్తుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి ధ్యాన మందిరాన్ని, శివాజీ విగ్రహాన్ని ప్రధాని పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులు దాని ప్రాముఖ్యతను మోదీకి వివరించారు.అంతకుముందు కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు.

ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ రాష్ట్రంలో పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ, పెట్రోలియం వంటి పలు రంగాలకు చెందిన సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. నన్నూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ సంస్కరణలపై జరిగే బహిరంగ సభలో కూడా ఆయన ప్రసంగించనున్నారు.

# ఇందిరమ్మ ఇల్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 16:**



యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు బిల్లులు వస్తున్నాయా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. గురువారం యాదగిరిగుట్ట మండల పరిధిలోని పెద్ద కందుకూరు, రామాజీపేట గ్రామాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించారు. రెండు గ్రామాల్లోని నిర్మాణమవుతున్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. రామాజీపేట గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, పనుల పురోగతిని అడిగి పంచాయతీ కార్యదర్శిని తెలుసుకున్నారు. శ్లాబ్ వరకు పూర్తయిన ఇళ్లను పరిశీలించిన కలెక్టర్ మీ అకౌంట్లో రెండు బిల్లులు పడ్డాయా అని అడిగారు. పెద్దకందుకూరు గ్రామంలో ఇళ్లను పరిశీలించిన కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ మేస్త్రీకి ఎంత ఇచ్చారు. ఎంత రేటుకు ఇటుక కొనుగోలు చేశారని తదితర వివరాలు తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేసుకోవాలని, మిగిలిన బిల్లులు వెంటనే పడతాయని తెలిపారు. పెద్దకందుకూరు గ్రామంలో కొమ్మగాని లక్ష్మి అనే లబ్ధిదారు ఇంటిని పరిశీలించిన కలెక్టర్ ఇంటి నిర్మాణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమె కుమారుడు రవి పుట్టుకతో దివ్యాంగుడని, ఇంట్లో ఇద్దరమే ఉంటామని, రోజు గడటం కష్టమవుతుందని జిల్లా కలెక్టర్ కు లక్ష్మి వివరించింది. వెంటనే స్పందించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు బ్యాక్ అధికారులతో మాట్లాడి కిరాణా కొట్టు పెట్టుకోవడానికి లోన్ ఇప్పించాలని ఆదేశించారు. రవికి బ్యాటరీ ట్రై బండి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.



### పల్లె దవాఖాన తనిఖీ....

యాదగిరిగుట్ట మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలో పల్లె దవాఖానను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించిన ఆయన రోజు ఓపీలో ఎంత మంది వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పల్లె దవాఖానలో మందులు అందుబాటులో ఉన్నాయా ఆరా తీశారు. గత నెలలో ఎన్ని డెలివరీలు జరిగాయని, ఈ నెలలో ఎన్ని ఈడీలు ఉన్నాయని, చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్నారా అని తెలుసుకున్నారు. చిన్నకందూకూర్ గ్రామంలో గత నెల 2 డెలివరీలు ఉంటే అవి ప్రభుత్వాస్పత్రిలో జరిగాయని సిబ్బంది తెలిపారు.



# పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత..?

**జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 16:**

మెనూ ప్రకారం, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలంలోని చిన్న కందుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం విద్యార్థులకి పెట్టే భోజనం వంట చేయడం జరిగిందా లేదా అని పరిశీలించారు. వంటకి ఉపయోగించే వంట సామగ్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రతి రోజు మెను ప్రకారం రుచికరమైన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య ఎంత అని, అందులో పదవ తరగతి చదివే విద్యార్థులు ఎంత మంది ఉన్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పదవ తరగతిలో అన్ని సబ్జెక్ట్ లలో ఎంత మేరకు పోర్షన్ జరిగిందని తెలుసుకున్నారు. రోజు సాయంత్రం విద్యార్థులకి స్పెషల్ క్లాసులు చెప్తున్నారా అని, సబ్జెక్టులలో వెనకబడిన విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో కూడా 10వ తరగతిలో ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని, మంచి మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు 200 మందికి సైకిల్స్ బహుమతిగా ఇవ్వడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





# మిస్సింగ్ కేసును చేధించిన పరవాడ పోలీస్ శాఖ

**జయభేరి, పరవాడ:**

పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడు కనిపించలేదు అని గురువారం పోలీస్ స్టేషన్లో కేసు నోమోదు చేశారు.వివరాలోకి వెళ్ళితే పూలపల్లి సుధీర్ రామాలయం వీధి, పరవాడ లో బాలుర ప్రభుత్వ హైస్కూల్, పరవాడ 10వ తరగతి విద్యార్థి.స్కూల్ కి వెళ్తాను అని చెప్పి స్కూల్ యూనిఫాం ధరించి బ్యాగ్ తో ఇంటి నుండి స్కూల్ బయలుదేరి వెళ్లి సమయం గడుస్తున్నా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెంది తండ్రి పోలీస్ స్టేషన్లో కేసు నోమోదు చేశారు.పరవాడ సీఐ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో పోలీస్ శాఖ సిబ్బంది దీనిపై విచారణ చేపట్టరు అతి తక్కువ సమయంలోన్ తప్పిపోయిన బాలుడు విశాఖపట్నం బీచ్ దగ్గర ఉన్నాడు అని గుర్తించడంతో బాలుడు తల్లితండ్రులు ఊపిరి పిర్చుకొన్నారు. తక్కువ సమయంలోనే మిస్సింగ్ కేసును గుర్తించడంతో పోలీస్ శాఖ సిబ్బందిని అభిందించారు.

# ఉచిత పశు ఆరోగ్య శిబిరానికి విశేషా స్పందన

**జయభేరి, పరవాడ:**



పరవాడ మండలం కలపాక పంచాయతీ స్వయంభూవరం గ్రామంలో గురువారం పశు సంవర్ధక శాఖ,రాష్ట్రీయ గోకుల్ మిషన్ మరియు పశు గణాభివృద్ధి సంస్థల సహకారంతో పరవాడ పశు సంవర్ధక శాఖ సబ్ డివిజనల్ అసిస్టెంట్ డైరక్టర్ డా.రామకృష్ణ కీర్తి అధ్యక్షతన ఉచిత పశు ఆరోగ్య శిబిరం,పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరంతో పాటు కాలానుగుణంగా పాడి పశువులలో వచ్చే వ్యాధులు మరియు గర్భకోశ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు,గర్భ నిర్ధారణ వీర్యం గురించి అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ శిబిరంలో 36 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 27 పెయ్యలకు నట్టల నివారణ మందులు, పేడ మరియు రక్త నమూనాలను పరీక్షించి 25 పశువులకు ఇతర వ్యాధులకు వైద్యం అందించారు.ఈ శిబిరానికి హాజరైన పాడి రైతులందరికీ పాడి దిగుబడి పెంచేందుకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు , గర్భకోశ వ్యాధులకు,సకాలం లో ఎదకు రావడానికి కావలసిన మందులు ఇచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరవాడ సహాయ సంచాలకులు డా. రామకృష్ణ కీర్తి పశువులలో సకాలంలో ఎద గుర్తించుట, చూలు కట్టు విధానం మరియు ఎక్కువ శాతం ఆడ పెయ్యలు పుట్టే లింగ నిర్ధారిత వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఇలాంటి కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లంకెలపాలెం పశువైద్యులు డా.అనూష, డా. సౌజన్య మరియు వాడ చీపురుపల్లి పశువైద్యులు డా. సురేష్‌కుమార్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఇందల అశోక్, రాము,పశువైద్య సహాయకులు భాస్కర్,లక్ష్మణ్, శ్రీనివాస్, గోపాలమిత్రలు సన్యాసి నాయుడు, చిరంజీవి,పెందుర్తి నియోజక వర్గ పశువ్యాధి నిర్ధారణ కేంద్రం సిబ్బంది శంకర్, 1962 సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు ఊపందుకున్న ధరఖాస్తులు

- ఇతర రాష్ట్రాల వ్యాపారులు సైతం ఆసక్తి
- దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు

**జయభేరి, మేడ్చల్ :**



మేడ్చల్ జిల్లాలో మద్యం దుఖానాలను దక్కించుకునెందుకు వ్యాపారులు పోటీ పడుతున్నారని మేడ్చల్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్.కె. ఫయాజుద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం మద్యం టెండర్లలో పాల్గొనడానికి యువత, 70 సంవత్సరాలు పైబడిన వ్యాపార వేత్తలు, ఇతర వ్యాపారాలు లాభసాటిగా లేనందున వైన్స్ వ్యాపారం వైపు ఉత్సాహంగా ముందకు వస్తున్నారని ఆయన అన్నారు. మేడ్చల్ జిల్లాలో 118 దుకాణాలకు గురువారం మధ్యాహ్నం 1 గం.ల వరకు (1250) దరఖాస్తులు రావడం జరిగిందని, ఈ రోజు ఉదయం నుంచే వైన్స్ దరఖాస్తులు ఊపందుకున్నాయని అన్నారు. మద్యం షాపుల కోసం టెండర్ల ప్రక్రియలో భాగంగా అబ్కారి శాఖ గత సెప్టెంబర్ నెల 26 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రక్రియ ఈ నెల 18 తో ముగుస్తున్న నేపద్యంలో ఉత్సాహవంతులు స్వచ్చందగా ముందుకు వస్తున్నారు. పీర్జాదిగూడలోని పళని ఫంక్షన్ హాల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. టెండర్ల ప్రక్రియలో పాల్గొనే వారు ముందుగానే రూ. 3 లక్షలతో డిడి రూపంలో చెల్లించి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. తెలంగాణతో పాటు ఆంధ్ర ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ వ్యాపారులు సైతం ఆసక్తి కనబరుస్తు టెండర్ల ప్రక్రియలో పాల్గొంటున్నట్లు మేడ్చల్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్.కె. ఫయాజుద్దీన్ తెలిపారు. గురువారం మంచి రోజు కావడంతో దరఖాస్తులు ఊపందుకున్నాయి అని అన్నారు. జిల్లా పరిదిలోని కుత్బుల్లాపూర్ జిఎస్ఎల్ 72 షాపులకు అత్యదికంగా (37) దరఖాస్తులు రావడం జరిగింది అని తెలిపారు. ఈ ప్రక్రియలో మహిళలు కూడా ఆసక్తి చూపడం కొసమెరుపు ఇంకా రెండు రోజులు మాత్రమె గడువు ఉండటంతో శుక్ర, శనివారం అత్యదికంగా ధరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# భాజపా నేత మేక రాంరెడ్డిపై కేసు నమోదు

- కోర్టు పర్మిషన్తో క్రిమినల్ కేసు బుక్ చేసిన మేడిపల్లి పోలీసులు
- న్యాయం గెలిచిందంటున్న సీనియర్ జర్నలిస్ట్ జీ కుమార స్వామి
- మేడిపల్లి సిఐ గోవింద్ రెడ్డి, ఎస్ఐ నర్సింగ్ తిరుపతయ్యలకు కృతజ్ఞతలు



**జయభేరి, మేడిపల్లి, అక్టోబర్ 17 :**

అక్టోబర్ 9 తారీకు ఉదయం సోషల్ మీడియా వేదికగా సీనియర్ జర్నలిస్ట్ జి కుమార స్వామిని బెదిరించిన భాజపా నాయకుడు మేక రామ్ రెడ్డి పైన మేడిపల్లి పోలీసులు కోర్టు పర్మిషన్ తో 352 బిఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. అదేవిధంగా సదరు వ్యక్తికి నోటీసులిచ్చి చార్ షీట్ వేసి కోర్టుకు పంపిస్తామని తెలిపారు. ఈ మేరకు స్పందించిన బాధితుడు కుమారస్వామి మాట్లాడుతూ.. ఎట్టకేలకు న్యాయం గెలిచిందని, మేడిపల్లి పోలీసుల మీద నమ్మకం ఉంచి సుమారుగా వారం రోజులపాటు వేచి చూడడం జరిగిందని, కోర్టు పర్మిషన్ తో సదరు వ్యక్తి మీద కేసు నమోదు చేసి న్యాయం చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా ఇలాంటి వ్యక్తుల మీద నిఘా కూడా ఏర్పాటు చేసి మాలాంటి వారికి రక్షణ కల్పించాలని కోరారు. అదేవిధంగా అతని నుండి మాకు ప్రాణహాని ఉందని, సిటీ పరిధిలో ఎక్కడ, ఎప్పుడు ఏమైనా సదరు వ్యక్తే కారణమని మీడియాతో తెలియజేశారు. ఈ కేసు విషయంలో మాకు సహకరించిన మేడిపల్లి ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు, నా తోటి జర్నలిస్టు మిత్రులకు, అదేవిధంగా దళిత సంఘాలు నాయకులకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

- జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి
- స్కానింగ్ సెంటర్లు లపై ఆకస్మిక తనిఖీ

**జయభేరి, జగిత్యాల :**



గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం. జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జగిత్యాల పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను,మాత శిశు సంరక్షణ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్ మరియు డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు. ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు. ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో, ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు. లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ఫ్లెక్సీ బోర్డులు , ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా మరియు మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై నోటీసులు జారీ చేయబడతాయి. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, ఆరోగ్య విస్తీర్ణ అధికారి రాజేశం ఏనుగంటి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే

- బీసీల బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన
- లంబాడి హక్కుల పోరాట సమితి కేశం పేట మండల అధ్యక్షులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రాజు నాయక్




**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 16 :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని లంబాడి హక్కుల పోరాట సమితి కేశంపేట మండల అధ్యక్షులు జనసేన పార్టీ సీనియర్ నాయకులు జరుపుల రాజు నాయక్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై 18న బీసీల ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీల బంద్ కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ;బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కేల అందరూ ఐక్యతతో బీసీలకు మద్దతు ఇవ్వాలని అన్నారు. సంఖ్యాపరంగా బీసీలకు స్థానిక సంస్థల్లో, ఉద్యోగ అవకాశాల్లోనూ వారికి పూర్తిస్థాయి న్యాయం జరుగుతుందని అన్నారు. బీసీ లందరికీ ప్రతి ఒక్కరు మద్దతు తెలిపి 42 శాతం రిజర్వేషన్ ఖరారు అయ్యేటట్లు అండగా ఉండాలని, ఈనెల 18న జరిగేటువంటి బీసీ బందుకు ప్రతి ఒక్కరూ బీసీలకు మద్దతు తెలిపి ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు. బీసీ బందుతో కేంద్ర స్థాయి వరకు బీసీ రిజర్వేషన్ సమస్య తక్షణ పరిష్కారం అయ్యేవరకు అందరం అండగా ఉండాలని ఆయన అన్నారు. బీసీల న్యాయపోరాటంకు లంబాడి హక్కుల పోరాట సమితి పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు.

# మేయర్ చేతుల మీదుగా సన్మానం




**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చేతుల మీదుగా సన్మానం అందుకొన్న తైక్వాండో మాస్టర్ బొబ్బిలి రెడ్డి. ఈ నేల పాండిచ్చేరిలో జరిగిన గౌరవ డాక్టరేట్ అవార్డుల కార్యక్రమంలో మార్షల్ ఆర్ట్స్ విభాగంలో గౌరవ డాక్టరేట్ అందుకున్న మాస్టర్ బొబ్బిలి రెడ్డిని వారు కొనియాడారు. ఈ కాలం పిల్లలకి కరాటే వంటి క్రీడలు ఎంతో అవసరం అని అలాగే బుద్ధనగర్ సాయిబాబా టెంపుల్ గ్రౌండ్ లో ఎన్నో సంవత్సరాలుగా కరాటే నేర్చుకుంటున్న పిల్లలకి, మాస్టర్ బొబ్బిలి రెడ్డికి నా పూర్తి ప్రోత్సాహం, సహకారం ఉంటుంది అని మేయర్ అమర్ సింగ్ తెలిపారు.



## ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 16:**

జిల్లాలో ఉన్న ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లవుడియా రాజు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆరు ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలు ఉన్నాయని, పాఠశాలలు మండల కేంద్రం పేరుతో ఉన్న మండల కేంద్రానికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని, విద్యార్థులు పాఠశాలకు కాలినడకన ఆటోలలో ప్రైవేట్ వాహనాల్లో వెళ్తున్నారని, పాఠశాలకు సమయానికి వెళ్లలేక పోతున్నారని విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గ్రామాల నుండి వచ్చే బస్సులు సమయానికి రాక పాఠశాలకు సమయానికి వెళ్లలేని దృష్టి ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో బొమ్మలరామారం మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు బస్సు లేక ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేస్తున్న ఇద్దరు విద్యార్థులను హాజీపూర్ ఘటనలో అత్యాచారం చేయడం జరిగిందని అన్నారు. కావున ఇలాంటి సంఘటన జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ధరావత్ జగన్, నాయకులు మోహన్, నితిన్, రాజశేఖర్, రాజేందర్, పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బదిలీ వీడ్కోలు సమావేశం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బండ్లగూడ డిపోకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గురువారం దేవరకొండ డిపోలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. బదిలీపై వెళ్తున్న డిపో మేనేజర్ రమేష్ బాబును డిపో అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ.. డిపోలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది అందరి సహకారంతో డిపోను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపినట్లు తెలిపారు. రాఖీ పౌర్ణమి, దసరా, పండుగల సమయంలో ఉత్తమ సేవలు అందించి డిపోకు మంచి పేరు తీసుకొచ్చిన సిబ్బందికి అభినందనలు తెలిపారు. డిపోను వదిలి వెళుతున్నందుకు బాధగా ఉందన్నారు. మీ అందరి సహాయ సహకారాలు ఎప్పటికీ మరువలేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం ఎఫ్ వెలుగు కృష్ణయ్య వెల్ఫేర్ బోర్డు సభ్యులు సమద్, పాపరాజు, టి ఐ దీప్ లాల్ మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## DPR పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి

- విద్యార్థిని చితకబాదిన DPR పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి
- కనిస సదుపాయాలు లేకుండా నడుపుతున్న DPR పాఠశాల యాజమాన్యం
- బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ




**జయభేరి, దేవరకొండ :**

DPR పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి అని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని DPR పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన సందర్భంగా DPR పాఠశాల ఎదుట బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యార్థిని చితకబాదిన DPR పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనకు వ్యతిరేకంగా విద్యార్థిని చితకబాధం చాలా బాధాకారం అని ఆయన అన్నారు. తక్షణమే DPR పాఠశాల గుర్తింపు రద్దుచేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనిచో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, జమీర్, జగన్, రాఖీ, వెంకటేష్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ లో నివాసానికి చోటు

**జయభేరి, దేవరకొండ :**

తాటికలు గ్రామానికి చెందిన గోవిందు సుభద్రమ్మ కుమారుడు రవి, కుమార్తె జ్యోతి దేవరకొండలో నివాసం ఉంటున్నారు వారికి సొంత ఇల్లు లేని కారణంగా నిరాశరాయులై రోడ్డు మీద పడ్డ కారణంగా దేవరకొండ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హనుమాన్ శాఖ ఆధ్వర్యంలో ఆలంపల్లి నరసింహ మాజీ మున్సిపల్ చైర్మన్ తోడ్పాటుతో వారికి దేవరకొండ లోని డబుల్ బెడ్ రూమ్ ఇంటిలో ఆశ్రయం కల్పించడం జరిగింది , ఆ ఇంటిలో కరెంటు , నీటి సదుపాయం కల్పించడం జరిగింది. ఇందులో హనుమాన్ శాఖ గౌరోజు బ్రహ్మచారి నీలా అశోక్ నేతల వెంకటేష్, రామకృష్ణ, రాస మల్ల నాగయ్య, నీలా సుమన్, దాసపత్రి రాము, పాటిల్ ,మారం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసి జెఎసి బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం

- బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి
- ఎం. పవన్ చౌహాన్ ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

**జయభేరి, షాద్ నగర్, అక్టోబర్ 16 :**





బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన బిసి ఐక్య కార్యాచరణ కమిటీ (బిసి జెఎసి) బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా షాద్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా పాల్గొంటామని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ చౌహాన్ మట్లాడుతూ; బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు.

బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదవ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

# సమర్ధవంతమైన నేతకే డిసిసి అధ్యక్ష బాధ్యతలు

- కార్యకర్తల అభిప్రాయం మేరకే అధ్యక్షుడి ఎంపిక
- ఏఐసీసీ అబ్జర్వర్ దేబాశిష్ పట్నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య

**జయభేరి, బయ్యారం, అక్టోబర్ 16:**



సమర్ధవంతమైన నాయకత్వాన్ని ఇచ్చే వారికే జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఏఐసీసీ అబ్జర్వర్ దేబాశిష్ పట్నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యలు స్పష్టం చేశారు.మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ఎన్నికలలో భాగంగా గురువారం గార్ల బయ్యారం సంయుక్త మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శ్రీ కోదండ రామస్వామి ఫంక్షన్ హాలులో నిర్వహించారు .ఈ సందర్భంగా దేబాశిష్ పట్నాయక్,కోరం కనకయ్య లు మాట్లాడుతూ,సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంతో రాహుల్ గాంధీ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి పోటీపడే ఆశావహుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేసే వారిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల విధానం పారదర్శకంగా ఉంటుందని తెలిపారు.ఎన్నికలు ప్రజాస్వామ్య బద్దంగా జరగాలనే ఉద్దేశంతోనే ఏఐసీసీ కమిటీ పరిశీలకులను నియమించిందని తెలిపారు.నూతనంగా ఎన్నిక అయ్యే అధ్యక్షులు కార్యకర్తలందరినీ సమన్వయపరచుకొని జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి, బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, గార్ల బయ్యారం మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, కంబాల ముసలయ్య, భూక్య ప్రవీణ్ నాయక్, గుండా వెంకట్ రెడ్డి, మాలోతు వెంకట్ లాల్, కట్ట శ్రీను, వెంకటపతి, సురేష్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు



**వర్షా కాల సీజన్‌లో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 1 కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించనున్నట్టు అంచనా వేసిన నేపథ్యంలో, ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాల్లో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది.**

**జయభేరి, హైదరాబాద్ :**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రంలో దిగుబడి సాధించిన ధాన్యంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌర సరఫరాల విభాగం అంచనా. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది. మరో 15 లేదా 20 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని మంత్రిమండలి తీర్మానించింది. ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీ చర్యలు తీసుకోవడమే కాకుండా, ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో కొత్తగా మూడు (3) వ్యవసాయ కళాశాలలు, హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లో ఏర్పాటుకు ఆమోదం. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించాలని, సంబంధిత ఏర్పాట్ల కోసం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది. ఇద్దరు పిల్లలకు మించి సంతానం కలిగిన వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనపై చర్చించిన మంత్రిమండలి, గరిష్ఠ నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయం వ్యక్తం కావడంతో ఆ నిబంధనను ఎత్తివేసేందుకు అంగీకరించింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఏన్మార్ మార్కెట్ యార్డ్‌కు 10 ఎకరాలు కేటాయించింది.నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయానికి ఇప్పుడున్న చోటనే అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయిస్తూ తీర్మానం. ఈ యూనివర్సిటీ అడ్మిషన్లలో తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతం పెంచాలని కోరింది.హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి మెట్రో 2A, 2B విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ మోడ్‌లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది.అందుకు సాధ్యాసాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు. అధికారుల కమిటీ అందించే నివేదికను మంత్రివర్గ ఉప సంఘం సమగ్రంగా అధ్యయం చేస్తుంది.రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ఆమోదం.ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములకు ప్రత్యామ్నాయంగా ఆ శాఖకు 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ తీర్మానం.కృష్ణా వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హైక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకారం.మన్ననూర్ శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని నిర్ణయం.

# కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్

**జయభేరి, గార్ల, అక్టోబర్ 16:**





క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది పకడ్బందీగా వీధులు నిర్వహించాలని ఎలాంటి నిర్లక్ష్య ఆరోపణలు వచ్చిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, డిఆర్డిఓ పిడి మధుసూదన్ రాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, విజయనిర్మల, ఆర్డిఓ లు గణేష్, కృష్ణవేణి లతో కలిసి ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, విశ్రాంతి ప్రదేశాలు, ప్యాడీ క్లీనర్స్, మాయిశ్చర్ మిషన్లు, గన్ని సంచులు, టార్పాలిన్ల సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

వాతావరణ మార్పులు చేర్పుల విషయాలు ప్రతి విషయాలను రైతులకు తెలియజేయాలని ఎఫెక్యూ నామ్స్ ప్రకారం 17 శాతం మాయిశ్చర్ వచ్చిన తర్వాతనే కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా రైతులకు అవగాహనా కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేసే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఎక్కడా కూడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ సూచనలు, ఆదేశాలు, నిబంధనల ప్రకారం అందుకు అనుగుణంగా పక్కా ప్రణాళికతో బాధ్యతాయుతంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వహించాలని సూచించారు.

## అక్టోబర్ 18 రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి

**జయభేరి, దేవరకొండ :**



సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ ఎక్స్ రోడ్డు నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు 500 మంది బీసీ సభ్యులతో భారీ ర్యాలీ తాటి కోల్ ఎక్స్ రోడ్డు నుంచి భారీ ర్యాలీ నిర్వహించి కోర్టు వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈ నెల 18న జరగబోయే రాష్ట్ర బంద్ ను స్వచ్ఛందంగా అందరూ జయప్రదం చేయాలని కోరారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలలో ఇచ్చిన తరువాతే ఎలక్షన్స్ జరపాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన నిరసనలు చేపట్టడానికి కూడా వెనుకాడబోమని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి అయినా రిజర్వేషన్ సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల ఆర్మీ శ్రీను, రెడ్డి కోటేశ్వరరావు, MD అబ్దుల్ కలామ్, పత్లవత్ లక్ష్మణ్ నాయక్, లావుడి బాషా చౌహాన్, D. శాంసన్, రెడ్డి యాదయ్య, B. శివ గౌడ్, P. కృష్ణమా చారి, శ్రీనివాస చారి, భానుచందర్ గౌడ్, కృష్ణ ప్రసాద్, వెంకటేశం, మోర వెంకట్ యాదవ్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# నాగ్ సినిమాలో లేడీ సీఎం ఎవరు?

నాగార్జున తన వందవ సినిమాను నిశ్శబ్దంగా మొదలుపెట్టారు. రా.కార్తీక్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై ఆసక్తికరమైన విషయాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఇందులో టబు ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్టు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరో క్రేజీ అప్‌డేట్ బయటకొచ్చింది. అనుష్కను ఇందులో కథానాయికగా తీసుకుంటున్నారట. చర్చలు కూడా దాదాపుగా పూర్తయ్యాయని తెలుస్తున్నది. అనుష్కను 'సూపర్' సినిమాతో నాగార్జునే టాలీవుడ్‌కి పరిచయం చేశారు. ఆ తర్వాత డమరుకం, రగడ చిత్రాల్లో వారిద్దరూ కలిసి నటించారు. ఇప్పుడు ఆయన వందవ సినిమాలో కూడా స్వీటీనే కథానాయికగా నటించడం నిజంగా ఆసక్తికరమైన విషయమే. ఇదిలావుంటే.. దర్శకుడు రా.కారీక్ ఈ సినిమాను ఓ పొలిటికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారట. ఇందులో ఓ హీరోయిన్ లేడీ సీఎంగా కనిపిస్తారని తెలుస్తున్నది. నాగచైతన్య, అఖిల్ కూడా ఇందులో గెస్ట్ రోల్స్ చేస్తున్న విషయం తెలిసిందే.

# అన్నింటికంటే మనశ్శాంతి ముఖ్యం



హిట్లు, ఫ్లాపులు పట్టించుకోకుండా సినిమాలు చేసుకుంటూ పోతుంటారు బాలీవుడ్ సూపర్‌స్టార్ అక్షయ్‌కుమార్. ఎట్టిపరిస్థితుల్లో ఆయన నుంచి ఏడాదికి రెండుమూడు సినిమాలైతే కచ్చితంగా వస్తుంటాయి. ఆ విధంగా తన అభిమానులకు చేరువగా ఉంటారాయన. రీసెంట్‌గా ఓ సినిమా ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న అక్షయ్ తన సక్సెస్ సీక్రెట్‌ను వివరించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ మాటలు వైరల్‌గా మారియి. 'పని చేయడం మాత్రమే మన చేతిలో ఉంటుంది. ఫలితం మన చేతిలో ఉండదు. ఇది నేను ప్రగాఢంగా నమ్ముతా. నా సినిమాల జయాపజయాల గురించి అస్సలు ఆలోచించను.
ఫలితం ఏదైనా పట్టించుకోను. లైఫ్‌లో డబ్బు, ఫేమ్ వీటన్నింటికంటే మించింది మనశ్శాంతి. విజయాన్నీ, డబ్బునీ తలకెక్కించుకుంటే మనశ్శాంతి లోపిస్తుంది. మనసు ప్రశాంతంగా లేనప్పుడు ఎంత సంపాదించినా, ఎన్ని విజయాలను సాధించినా వాటికి అర్థం ఉండదు.' అని చెప్పుకొచ్చారు అక్షయ్‌కుమార్. డబ్బు ప్రాధాన్యతను మీ అమ్మాయికి నేర్పిస్తారా? అని అడగ్గా.. 'అది నేర్పాల్సిన పనిలేదు. కష్టపడి సంపాదించేవాళ్లకు ఆటోమేటిగ్గా తెలిసిపోతుంది.' అన్నారు అక్షయ్.

# స్టన్నింగ్ లుక్స్‌తో చంపేస్తోన్న ప్రగ్యా..



ప్రస్తుతం ఈ బ్యూటీ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ నటిస్తున్న టైసన్ నాయుడు చిత్రంలో నటిస్తుంది. అలాగే అఖండ 2లో అతిథిగా కనిపించే అవకాశం ఉందని టాక్. తెలుగులో అనేక చిత్రాల్లో నటించినప్పటికీ ఈ బ్యూటీకి అంతగా గుర్తింపు రాలేదు. అలాగే ఇప్పటివరకు ఈ అమ్మడుకు సరైన బ్రేక్ సైతం రాలేదు. తాజాగా ఈ అమ్మడు డిజైనర్ శారీలో వయ్యారాలతో హొయలు పోయింది. రోజ్ గోల్డ్ చీరకట్టులో అందాల షో చేసింది ఈ సొగసరి. ఇప్పుడు ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోస్ చూసి క్రేజీగా రియాక్ట్ అవుతున్నారు నెటిజన్స్. ప్రస్తుతం ఆమె ఫోటోస్ నెట్టింట చక్కర్లు కొడుతుండగా.. ఇంతందాన్ని టాలీవుడ్ పట్టించుకోవడం లేదంటూ కామెంట్స్ చేస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్.. మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదువుకుంది. కాలేజీ రోజుల్లోనే నటనపై ఆసక్తి కలిగిన ఈ అమ్మడు.. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. ఫెమినా మిస్ ఇండియా 2008 పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డాన్సింగ్ క్వీన్ టైటిల్స్ గెలుచుకుంది.

# ఆ స్టార్ హీరో అంటే ఇష్టం..

రిషబ్ శెట్టి తెరకెక్కించిన కాంతార చాప్టర్ 1 సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇందులో ఆమె అందం, అభినయం ప్రేక్షకులను ఫిదా చేశాయి. ఈ సినిమాతో ఆమెకు మరిన్ని ఆఫర్స్ క్యూ కట్టినట్లు సమాచారం. ప్రస్తుతం ఎన్టీఆర్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ చిత్రంలో నటిస్తుంది. ఇదిలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రుక్మిణి వసంత్.. తెలుగులో తనకు ఇష్టమైన హీరో గురించి చెప్పేసింది. తెలుగులో మీకు ఏ హీరో అంటే ఇష్టం ? ఎవరితో నటించాలని ఉందని అడగ్గా.. తనకు న్యాచురల్ స్టార్ నాని అంటే ఫేవరేట్ అని తెలిపింది. ఆయనతో కలిసి సినిమా చేయాలనుకున్నట్లు తెలిపిందిప్రస్తుతం రుక్మిణి వసంత్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో తెగ వైరలవుతున్నాయి. మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటున్న ఈ ముద్దుగుమ్మ.. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ఇటీవల వరుసగా కాంతార సినిమాలో తన లుక్స్ షేర్ చేస్తూ జనాలను కట్టిపడేసింది.



# కెప్టెన్సీ టాస్క్‌లో వైల్డ్ పోటీ... రమ్యకి గాయం, మాధురి రీతూ మధ్య కోల్డ్ వార్



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 రోజు రోజుకీ మరింత హై వోల్టేజ్ డ్రామాతో ముందుకు సాగుతోంది. గత సీజన్లతో పోలిస్తే ఈ సీజన్ నిజంగానే రణరంగంలా మారింది. ఎమోషన్, రొమాన్స్, కామెడీ అన్నీ కలగలిపి ప్రేక్షకులకు వినోదం పంచుతున్నప్పటికీ, వైల్డ్ కార్డ్ ఎంట్రీలతో గేమ్ ఇప్పుడు మరింత హీటెక్కింది. హౌస్‌లో టాస్కులు, నామినేషన్లతో ఉద్రిక్తంగా మారుతుండగా, కంటెస్టెంట్ల మధ్య పోటీ పీక్స్‌కి చేరుకుంది. తాజాగా జరిగిన కెప్టెన్సీ టాస్క్‌లో బిగ్ బాస్ "వైల్డ్ గోల్ గేమ్" అనే టాస్క్ ఇచ్చాడు. గార్డెన్ ఏరియాలో నిర్వహించిన ఈ టాస్క్‌లో కంటెస్టెంట్లు తమ ఎదురుగా ఉన్న గోల్‌పోస్ట్‌లో బంతిని వేయాల్సి ఉంటుంది. ఆట ప్రారంభమైన కొద్దిసేపటికే అది పూర్తిగా ఫిజికల్‌గా మారింది. ఆటలో భాగంగా భరణిని అడ్డుకునే ప్రయత్నంలో రమ్య కింద పడిపోవడంతో తలకు గాయం అయ్యింది. దీంతో ఆమె తాత్కాలికంగా ఆట నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.
ఈ ఘటనతో వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్లు టాస్క్‌లోని హింసాత్మక వైఖరిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే తనూజ కౌంటర్ ఇస్తూ, "వైలెన్స్ మొదలుపెట్టింది మీరు కదా?" అంటూ ఘాటుగా స్పందించింది. ఈ వ్యాఖ్యలతో హౌస్‌లో వాతావరణం మరింత టెన్షన్‌గా మారింది. మరోవైపు మాధురి, రీతూ మధ్య మాటల యుద్ధం హౌస్‌లో హైలైట్‌గా మారింది. ఇద్దరి మధ్య నామినేషన్ నుంచి వచ్చిన పొరపొచ్చాలు ఈ సారి టాస్క్ సమయంలో పెద్ద వాదనగా మారింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ ఇద్దరూ హద్దులు దాటే స్థాయిలో ప్రవర్తించారు.
ఈ వారం కెప్టెన్సీ ఛాన్స్ వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్లకే ఇచ్చిన బిగ్ బాస్, చివర్లో కీలక ట్విస్ట్ ఇచ్చాడు. కెప్టెన్సీ కంటెండర్షిప్‌ను కాపాడుకోవడం కూడా వారి బాధ్యతే అని ప్రకటించాడు. ఫైనల్ రౌండ్‌కి సుమన్, గౌరవ్, నిఖిల్ (నాగార్జున ఇచ్చిన పవర్ ద్వారా) ఎంపికయ్యారు. వీరిలో ఎవరు కెప్టెన్‌గా అవుతారో చూడాలి. అయితే హౌస్‌లో గొడవలు పెరుగుతున్నా, ఫన్ ఎప్పుడూ తగ్గడం లేదు. ఇమ్మాన్యుయేల్ తన కామెడీతో హౌస్‌లో నవ్వులు పూయిస్తున్నాడు. గతంలో తనూజతో ఫన్నీ మొమెంట్స్ పంచుకున్న ఇమ్ము, ఇప్పుడు రమ్యతో "అపరిచితుడు రాములా" స్కిట్ చేసి అందరినీ కడుపుబ్బా నవ్వించాడు. మొత్తం మీద... గొడవలు, గాయాలు, నవ్వులు అన్నీ కలగలిపి ఈ వారం బిగ్ బాస్ హౌస్ పూర్తిగా ఎంటర్టైన్మెంట్ ప్యాకేజీగా మారింది. ఇక రాబోయే ఎపిసోడ్లలో కెప్టెన్సీ ఎవరిదవుతుందన్నదే ఇప్పుడు హాట్ టాపిక్.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**